క్లుప్తంగా

ఆలయానికి విరాళం

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర రూ.లక్ష, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు రూ.50 వేలు విరాళాన్ని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, రామాలయ కమిటీ చైర్మన్ సామినేని బాబురావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ అంబటి వెంకటి, గౌడ కులస్తులు బైరు శ్రీరాములు, పుల్లయ్య, వీరబాబు, కాసాని బుచ్చిబాబు, కొండా గోపి పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఏన్కూరు: ఈ నెల 21న ఖమ్మం ఎస్‌బీఐటీ కళాశాలలో పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై బాదావత్ రవి అన్నారు. మండల కేంద్రంలో మెగా జాబ్‌మేళ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. జాబ్‌మేళాకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఫామ్స్ పోలీస్‌స్టేషన్‌లో అందించనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ బయ్యారపు అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

బోనకల్: మే 29న ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్లను మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి వర్గీయులు ఆవిష్కరించారు. ఉమ్మినేని కృష్ణ, సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ, సొసైటీ డైరెక్టర్ తోటకూర వెంకటేశ్వర్లు, నారాయణ, వెంకటేశ్వర్లు, ప్రదీప్, బందం తిరుపతిరావు, కృష్ణ పాల్గొన్నారు.

త్రిరాత్రి మహోత్సవాలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో సోమవారం త్రిరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం తమలపాకులతో అర్చన, అన్నదానం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఆర్థికసాయం

పెనుబల్లి: మండల పరిధిలోని వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988–89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమతో పాటు చదువుకున్న మిత్రుడి కూతురు వివాహానికి సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని మండాలపాడుకు చెందిన తడికమళ్ల నాగరాజు ఆయన మృతి చెందగా ఆయన కుమార్తె మౌనిక వివాహానికి తన స్నేహితులు రూ.27 వేలు అందజేశారు. విఠల్‌రావు, శ్రీను, కృష్ణయ్య, గురులింగాచారి, రాఘవ కుమార్, నాగేశ్వరరావు,రాజశేఖర్, రాంబాబు, ప్రభాకర్, దాసు, దావీదు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి..

తల్లాడ: కేశ్వాపురం గ్రామ పంచాయతీ తొలి సర్పంచ్, సీపీఎం నాయకులు యర్రనేని పురుషోత్తంరావు (72) సోమవారం మృతి చెందగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాచర్ల భారతి, ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, తల్లాడ, కల్లూరు జెడ్పీటీసీలు దిరిశాల ప్రమీల, కట్టా అజయ్‌కుమార్, మాదినేని రమేష్, తాతా భాస్కర్‌రావు, డి.వెంకట్‌లాల్, సర్పంచ్ వనగండ్ల అలేఖ్య, సీపీఎం మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, రామారావు, రాజారావు, అమరేందర్, మహేంద్ర, వాసు, మోహన్‌రావు పాల్గొన్నారు.

కార్మికులకు స్వీట్లు పంపిణీ


స్వీట్లు పంచుతున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించటంతో సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేసుకున్నారు. ముందుగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి రింగ్‌సెంటర్‌లో బాణసంచా కాల్చారు. ఆల్బర్ట్ రామారావు, సెంట్రల్ కార్యదర్శి రావి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కృష్ణ, ఫసల్ బాబా, కాంతారావు, కోటేశ్వరరావు, మారబోయిన ప్రసాద్, బాజీ, ఏడుకొండలు, ఉమామహేశ్వరచారి, ఖాదర్‌బాబా, ఖాసీంసాహెబ్, శివ, ప్రకాష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

ఎర్రుపాలెం: మండలంలోని రాజుల దేవరపాడు గ్రామంలో హనుమాన్ జయంతి నిర్వహించిన రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి బహుమతులు అందజేశారు మాజీ సర్పంచ్ బండారు నరసింహారావు, దాతలు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, వేమిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, బండార్ రామారావు, మగినం కృష్ణ, వెంకటేష్, వెంకట్రావు, రవి, బాజీ, పుల్లారెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

లూర్థుమాత తిరునాళ్లు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో లూర్దు గిరిమాత తిరునాళ్ల మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. విచారణ గురువులు ఫాదర్ తలపనేని అంతోని ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు.

పల్లెల సమస్యలు తీరేదెన్నడు?

శివారు గ్రామాలను పట్టించుకోని అధికారులు, పాలకులు

- కానరాని కనీస రహదారి సౌకర్యం
- ఫలితంగా ఆర్టీసీ బస్సుల జాడ ఎరుగని ప్రజలు


అధ్వానంగా మారిన దనియాలగూడెం రహదారి


నడిచి వెళ్తున్న గ్రామస్తులు

ముదిగొండ: ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం.. అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతాం... అని అధికారులు, పాలకులు చెప్పే మాటలు నీటి మీద రాతల్లా మారాయి. ఐదేళ్లకోమారు ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా.. అధికారులు వచ్చివెళ్తున్నా కొన్ని గ్రామాల రూపురేఖలు మారడం లేదు. ఫలితంగా రహదారి వంటి కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ రెండు గ్రామాల్లో అంతే...

ముదిగొండ మండలం కట్టకూరు పంచాయతీ శివారు గ్రామమైన సీతారాంపురం, యడవల్లి గ్రామపంచాయతీలోని దనియాలగూడెం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. సీతారాంపురంలో రెండు వార్డులు, 88 నివాస గృహాలకు గాను 250 మంది జనాభా ఉన్నారు. ఇక దనియాలగూడెంలో కూడా రెండు వార్డుల్లో 350 మంది జనాభా నివసిస్తున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు మొక్కుడి సమావేశాలు పెట్టడం, అరకొర వసతులు కల్పించి పన్నులు వసూలు చేసుకెళ్లడం తప్పితే కనీస సౌకర్యాల కల్పనపై ఎవరూ దృష్టి సారించడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రెండు గ్రామాల రహదారులను పరిశీలిస్తే కంకర తేలిన బాటలో దారికి ఇరువైపులా కంప చెట్లు, ముళ్లపొదలతో దర్శనమిస్తాయి. ఫలితంగా ఆ గ్రామాలకు బస్సులు రావు. దీంతో ఆటోల్లో ప్రయాణించాలంటే రెండింతలు చెల్లించడమా.. లేదంటే నడిచి వెళ్లడమో చేయాల్సిందే. అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనాలు కూడా వచ్చే పరిస్థితి లేక ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు. ఇక సీతారాంపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాల కట్టకూరుకు మార్చడంతో అక్కడి నుంచి నిత్యం స్కూల్‌కి వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సిందే. ఈ గ్రామంలోని మూడు చేతి పంపులకు గాను ఒకటే పనిచేస్తుంది. అలాగే, అంతర్గత రహదారులు, సైడ్ డ్రెయిన్లే మాట చెప్పుకోకపోవడమే మంచిది. సీతారాంపురం వద్ద చెప్టా మునకప్రాంతంలో ఉండగా కొద్దిపాటి వర్షం వచ్చినా రాకపోకలు నిలిచిపోతాయి. రేషన్ బియ్యం తీసుకురావాలన్నా కట్టకూరు నడుస్తూ వెళ్లాల్సి వస్తున్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

తాగునీటికి కూడా ఇబ్బందే..



సీతారాంపురం రోడ్డుకి ఎప్పుడు మోక్షం కలుగుతుందో ఏమో. చెరువు కట్టపై నుంచి రోజు నడిచి వెళ్తున్నాం. అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. తాగునీటి సమస్య కూడా ఉంది. వర్షాకాలం లోలెవల్ చప్టాలో నుంచి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటోంది.

– మునగంటి వెంకటేష్, సీతారాంపురం

సమస్యలు పరిష్కరించాలి



రోడ్డు సరిగ్గా లేక 108 వాహనం కూడా రావడంలేదు. రోడ్డు ఇరువైపులా కంపతో మూసుకుపోయింది. మా ఊరికి బస్ కూడా రావడం లేదు. ఆటోల్లో వెళ్లాలంటే ఎక్కువ కిరాయి ఇవ్వాలి. ముదిగొండ, ఖమ్మం వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోంది.

– వట్టే రేణుక, సీతారాంపురం

కాంగ్రెస్ హయాంలోనే సుపరిపాలన


కల్లూరు రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు

కల్లూరు రూరల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి ప్రజలకు సుపరిపాలన అందిస్తామని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. సోమవరం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించి, ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు.

నివాళి..

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గోగులమూడి వెంకటరెడ్డి తల్లి సీతారత్నం ఇటీవల మరణించటంతో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిప్యూటీ కన్వీనర్ కొండూరు కిరణ్, సర్పంచ్ జక్కుల ప్రభాకర్, నాయకులు శౌరి, రామకృష్ణ, గోపి, కృష్ణకుమారి, భాస్కర్‌రావు, నరేంద్ర, సమీర్, మాధవరావు, నాగేశ్వరరావు, కృష్ణయ్య, నాయుడుప్రసాద్, మాధవరావు, వెంకటేశ్వర్లు, రాంబాబు, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, రెహ్మాన్, వసంతరావు, కాసర రాజశేఖర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరలు పాల్గొన్నారు.

సింగరేణి బాధితులకు న్యాయం చేయండి


గిరిజన కమిషన్ సభ్యుడితో నాయకులు

సత్తుపల్లి: సత్తుపల్లిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో బాంబు పేలుళ్ల వల్ల ఎక్కువగా గిరిజనుల కుటుంబాలే నష్టపోతున్నందున న్యాయం చేయాలని ఖమ్మం బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు కోరారు. ఈమేరకు సోమవారం ఖమ్మం వచ్చిన జాతీయ గిరిజన కమిషన్ సభ్యుడు అనంత్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తూ సింగరేణి యాజమాన్యం స్టే తీసుకొచ్చిందని తెలిపారు. కాలుష్యంతో ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతుండగా, ఇళ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇకనైనా బాధితులకు పక్కా గృహాలు, వైద్యసేవలు అందేలా గిరిజన కమిషన్ ద్వారా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులతో పాటు నందూనాయక్ ఉన్నారు.

మంద కృష్ణ పర్యటన

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో కూరపాటి సుందర్‌రావు ద్వితీయ వర్ధంతికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు, మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కూరపాటి సునీల్, నాయకులు కూరపాటి ప్రభాకర్, కనకపుడి శ్రీను, దాస్, తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ బొబ్బిళ్లపాటి బాబురావు , మండల కన్వీనర్ రమేష్, సాలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

తల్లాడ: పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మండలంలోని కుర్నవల్లి గ్రామంలోని కల్యాణ మండపంలో సోమవారం జరిగిన పాడి రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కృష్ణా మిల్క్‌కు ఆంధ్రా, తెలంగాణా అనే ప్రాంతీయ బేధం లేదన్నారు. బోర్డు డైరెక్టర్ సుశీల, ట్రస్ట్ సభ్యులు పి.సత్యనారాయణ, మేనేజర్ సాంబశివమూర్తి, పాడి సంఘం అధ్యక్షురాలు వై.పద్మావతి పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ ప్రారంభం

చింతకాని: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య అన్నారు. మండల పరిధిలో ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సోమవారం ప్రారంభించారు. జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, సర్పంచ్ తుడుం రాజేష్, ఉపసర్పంచ్ తుళ్లూరు అచ్చయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య పాల్గొన్నారు.

రానున్నది లౌకిక ప్రభుత్వమే..


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

తల్లాడ: దేశంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లౌకిక ప్రభుత్వమే గెలుస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తల్లాడలోని దొడ్డా కృష్ణయ్య భవనంలో సోమవారం మాదినేని రమేష్ అధ్యక్షతన పార్టీ సత్తుపల్లి డివిజన్ స్థాయి వర్క్ షాప్‌లో ఆయన ప్రసంగించారు. జూన్ నెల నుంచి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఖరారు కాలేదనీ, పొత్తు ఉంటే ఒకటి రెండు సీట్లు ఇస్తారని, లేకపోతే జిల్లాలోని అన్ని సీట్లకు పోటీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాచర్ల భారతి, సీనియర్ నాయకులు తాతాబాస్కర్‌రావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు పాల్గొన్నారు.

గుర్తింపుకార్డుగా యూనియన్ స్టిక్కర్

వైరా: ఆటో యూనియన్ వారు ప్రతీ ఆటోపై ఏర్పాటు చేస్తున్న స్టిక్కర్ ఆటో యజమానికి గుర్తింపు కార్డు వంటదని ప్రతీ ఒక్క ఆటోకు తప్పనిసరిగా స్టిక్కర్ వేసుకోవాలని ఎస్సై వీర ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆటో స్టాండ్‌లో మైత్రీ ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు పమ్మి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పమ్మి వెంకన్న, ప్రమ్మి ప్రసాద్, కొత్తపల్లి అచ్యుతరావు పాల్గొన్నారు.

పరామర్శ

ఏన్కూరు: మండల పరిధిలోని జన్నారంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎస్‌కె.హుస్సేన్ కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు మాళోతు రాందాస్ నాయక్, వేముల కృష్ణాప్రసాద్, పాశం శ్రీనివాసరావు, స్వర్ణ నరేందర్ పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

ఏన్కూరు: దాడి చేసుకున్న ఘటనలో ఇరువర్గాలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన జంఘం కృష్ణయ్య అతడి బంధువులు, జంఘం సంధ్యారాణి గ్రామంలోపాతకక్షల నైపథ్యంలో ఒకరినొకరు దూషించుకొని దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఇరువర్గాలకు గాయాలయ్యాయి. ఇరువర్గాల వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాదావత్ రవి తెలిపారు.

మహిళ కడుపులో కణితి తొలగింపు

మధిర: మధిర మెయిన్ రోడ్డులోని రమ ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ మనోరమ సోమవారం అరుదైన శస్త్ర చికిత్స చేశారు. కడుపునొప్పితో బాధపడుతున్న 40 ఏళ్ల మహిళ ఆస్పత్రికి రాగా పరీక్షించి ఆమె కడుపులో కణితిగడ్డలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆపరేషన్ చేసి నాలుగు కేజీల కణితి గడ్డలు తొలగించారు. ఈసందర్భంగా డాక్టర్ మనోరమ మాట్లాడుతూ మహిళల్లో ఇటువంటి సమస్యలు అరుదుగా వస్తాయని తెలిపారు.

మధిర మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాసరావు

మధిర: మధిర మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తొలిసారిగా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బంధం శ్రీనివాసరావుకు అవకాశం దక్కనుంది. మధిర మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామక ఫైల్‌పై మార్కెటింగ్ అధికారులు సంతకం చేశారు. ఈ వారంలో నియామక ఉత్తర్వులు రానున్నాయి.

త్రినాథ్‌కు సన్మానం

సత్తుపల్లి: చిన్న ఉద్యోగంలో చేరి ఉన్నత స్థాయి కమాండెంట్ పోస్టుకు నరుకుళ్ల త్రినాథ్ ఎదిగారని స్వచ్ఛంద సేవా సంస్థల సమన్వయకర్త చిత్తలూరి ప్రసాద్ అన్నారు. సోమవారం సత్తుపల్లి స్వచ్ఛంద సంస్థల తరుపున ఆయనను హైదరాబాద్‌లోని బుద్ధభవన్ పోలీస్ డైరెక్టరేట్ కార్యాలయంలో చిత్తలూరి ప్రసాద్, సృజన సమాఖ్య బాధ్యులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొల్లేపల్లి మధుసూదన్ రాజులతో కలిసి సత్కరించారు.

సేవారత్న అవార్డు అందజేత


అవార్డు అందుకుంటున్న రవికుమార్, అజిత

వైరా: వైరాలో ప్రత్యేక అవసరాల గల చిన్నారుల ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయ దంపతులు తాళ్లూరి రవికుమార్ అజిత దంపతులు ప్రైడ్ ఇండియా వారు ప్రదానం చేసిన సేవారత్న అవార్డును అందుకున్నారు. ఖమ్మంలోని టీఎస్‌జీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నగర మేయర్ పూనకొల్లు నీరజ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సీఎంఓ రాజశేఖర్, వైరా ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వరరావు తదితరులు వారిని అభినందించారు

డాక్టర్ శేషారత్నకుమారికి..

సత్తుపల్లిరూరల్: 25 ఏళ్లుగా విద్య, సామాజిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్నందుకు గాను మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారికి సేవారత్న అవార్డు లభించింది. ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఎంపీ, కళాశాల చైర్మన్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యూకేషనల్ ట్రస్టీ బండి అన్విదలు, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, చీఫ్ కౌన్సిలర్ వెంకటజవహర్, ప్లేస్‌మెంట్ అధికారి కృష్ణారెడ్డి, రామకృష్ణప్రసాద్, భాస్కర్ ముత్యాలు, యాకూబ్, శేఖర్‌బాబు అభినందనలు తెలిపారు.


అవార్డు అందుకుంటున్న శేషారత్నకుమారి..

చెక్‌డ్యాం నిర్మించాలి

ఏన్కూరు: మండల పరిధిలోని నాచారం రాళ్ల వాగుపై చెక్‌డ్యాం నిర్మించాలని కలెక్టర్ వీపీ గౌతమ్‌కు సోమవారం ఏన్కూరు ఎంపీపీ ఆరెం వరలక్ష్మీ వినతిపత్రం అందజేశారు. రాళ్లవాగుపై చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టడంతో 1000 ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని, బీడు భూములు సాగులోకి వచ్చి గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు.

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం


చింతకాని: సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్

చింతకాని/ ముదిగొండ: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. చింతకాని మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో, ముందిగొండలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. చింతకానిలో సర్పంచ్ నక్కనబోయిన సుజాత, జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతురావు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ శ్యాంసన్, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పుల్లయ్య ముదిగొండలో డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ దుర్గ, సొసైటీ చైర్మన్ ఏడుకొండలు, డైరెక్టర్లు వీరారెడ్డి, మల్లయ్య, శ్రీనివాసరావు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ/కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సాహిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తల్లాడ, కల్లూరు మండలకేంద్రాల్లో క్రీడా పోటీల ఆయనను ఎమ్మెల్యే ప్రారంభించారు. తల్లాడలో ఎంపీడీఓ రవీంద్రరెడ్డి , ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, రైతుబంధు మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, సర్పంచ్ పాట్టేటి సంధ్యారాణి, ఎస్సై సురేష్, ఎంఈఓ దామోదరప్రసాద్, ఈఓ ఉమ, శ్రీనువాసరావు, కిరణ్‌బాబు, శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, సుదర్శన్, ఉదయ్ పాల్గొన్నారు. కల్లూరులో పీడీ పీవీ సత్యనారాయణ రెడ్డి, పీఈటీలు విజయకుమారి, ఏనుగుల అంజి, పసుపులేటి వీరరాఘువయ్య, తొప్పెట లక్ష్మీనరసయ్య, తహసీల్దార్ బాబ్జిప్రసాద్, ఎస్సై పి.రఘు, ఎంఈఓ డి.ప్రసాద్, హెచ్‌ఎం జి.మాధవరావు, ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జిల్లా కమిటీ సభ్యులు చందర్‌రావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, కృష్ణ పాల్గొన్నారు.


కల్లూరు: పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సండ్ర


కారేపల్లి: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైరా ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి: కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ప్రారంభించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ తూమాటి శ్రీనివాస్, ఎంపీఓ రాజారావు, పీడీ పవన్‌కుమార్, ఎంపీపీ మాలోతు శకుంతల, వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీర వీరన్న, పిల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైరా: మున్సిపాలిటీలో క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, ఎస్సై వీరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఎంపీపీ కంకణాల సౌభాగ్యం ప్రారంభించారు. ఎంపీడీఓ వేణుమాధవ్, సర్పంచ్ సైదానాయక్, ఎంఈఓ ఇందిరాజ్యోతి, ఎంపీఓ శాస్త్రీ, కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్ పాల్గొన్నారు.

కొణిజర్ల: మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీఓ ఆర్ రమాదేవి, తహసీల్దార్ దొడ్డారపు సైదులు, ఎస్సై జె.శంకరరావు, ఎంఈఓ మోదుగు శ్యాంసన్, సర్పంచ్ చిలుకూరి నాగేంద్రమ్మ ప్రారంభించారు.

ఏన్కూరు: స్థానిక గురుకులంలో క్రీడాపోటీలను ఎంపీపీ ఆరెం వరలక్ష్మీ ప్రారంభించారు. జెడ్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీడీఓ బయ్యారపు అశోక్, ఎస్సై బాదావత్ రవి, పీఈటీలు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, తహసీల్దార్ తిరుమలాచారి, ఎస్సై ఎం.సురేష్ ప్రారంభించారు. సూపరింటెండెంట్ ఎ.వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలీ, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.


వైరా: పోటీలను ప్రారంభిస్తున్న చైర్మన్ జైపాల్


మధిరలో..


కొణిజర్లలో..


బోనకల్: క్రీడలు ప్రారంభిస్తున్న ఎంపీపీ సౌభాగ్యం


ఏన్కూరులో..


ఎర్రుపాలెంలో..